# నగరమంతా "మెట్రో "పరుగులు

**-రెండోదశ విస్తరణకు సర్కార్ గ్రీన్ సిగ్నల్**
**-పార్ట్-ఏలో 5 కారిడార్లు..76.4 కిలోమీటర్లు**
**-పార్ట్-బిలో శంషాబాద్ నుంచి ఫోర్త్‌సిటీవరకు మెట్రో నిర్మాణం**
**-నాలుగేళ్లలో పూర్తిచేసేలా ప్రభుత్వ ప్రణాళికలు**



**హైదరాబాద్, నవంబరు 2,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు జారీ చేసింది. రెండో దశలో నిర్మించబోయే 76.4 కిలో మీటర్ల మార్గానికి 24,269 కోట్ల రూపాయలను జారీ చేస్తూ జీవో.196 పేరుతో ఉత్తర్వులు విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో మెట్రో రైలు రెండో దశ నిర్మాణం జరుగుతుందని తెలిపిన ప్రభుత్వం, రాష్ట్ర వాటాగా రూ.7,313 కోట్లు, కేంద్రం వాటాగా 4,230 కోట్ల రూపాయలు ఉంటుందని పేర్కొంది. అలాగే జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, న్యూడెవలప్ మెంట్ బ్యాంకు, ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంకుల నుంచి 48 శాతం వాటాగా రూ.11,693 కోట్లు, పీపీపీ పద్దతిలో మరో 1,033 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో వెల్లడించింది.

మొదటి దశలో రూ.22,000 కోట్లతో 69 కిలో మీటర్లు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించామని, అది ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రపంచంలో నిర్మించిన అతి పెద్ద ప్రాజెక్టుగా తెలిపిన ప్రభుత్వం, రోజుకు 5 లక్షల మంది మెట్రో రైలులో ప్రయాణిస్తున్నట్లు వివరించింది. మొదటి దశ విస్తరణతోపాటు రెండో దశ చేపట్టే క్రమంలో నగర విస్తరణ, ట్రాఫిక్ రద్దీపై సమగ్రంగా అధ్యయనం చేశాక ప్రస్తుతమున్న మూడు కారిడార్లతో పాటు అదనంగా మరిన్ని కారిడార్లలో మెట్రో సేవలు అవసరమని ప్రభుత్వం గుర్తించినట్లు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**శంషాబాద్ ఎయిర్ పోర్ట్**

నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలో మీటర్లు రెండో దశలో మొత్తం 116.4 కిలోమీటర్లు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. అయితే అందులో మొదటగా పార్ట్ ఏ కింద 76.4 కిలోమీటర్ల మార్గానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశామని, పార్ట్ -బిలో నిర్మించనున్న శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలో మీటర్ల మార్గానికి సర్వే జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. కారిడార్ 4లో నాగోలు -శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.8 కిలో మీటర్లు, కారిడార్ 5లో రాయదుర్గ -కోకాపేట నియోపోలీస్ వరకు 11.6 కిలో మీటర్లు, కారిడార్ 6లో ఎంజీబీఎస్ నుంచి చాంద్రయాణగుట్ట వరకు 7.5 కిలో మీటర్లు, కారిడార్ 7లో మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4 కిలో మీటర్లు, కారిడార్ 8లో ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 7.1 కిలో మీటర్లు నిర్మించనున్నట్లు తెలిపిన సర్కార్, మెట్రో రైలు రెండో దశ పార్ట్‌బిగా కారిడార్ 9లో శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీలోని స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో రైలును అందుబాటులోకి తీసుకు రానున్నట్లు తెలిపింది.



# హైదరాబాద్ వార్త

## దీపావళితో నగర కాలుష్యం అధ్వాన్నం



**హైదరాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త**

రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పిసిబి) నగరంలో, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ధూళి కణాలు, కలుషిత వాయువులు, శబ్ద స్థాయిలను పరిసరాల్లో ఉన్న వాయు నాణ్యత (ఏఏక్యూ)ని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుంది. సిపిసిబి ఆదేశాలకు అనుగుణంగా దీపావళి లాంటి ప్రత్యేక సందర్భాల్లో పర్యావరన పరిస్థితి పర్యవేక్షణ 24 అక్టోబర్, 2024 నుండి నవంబర్ 7, 2024 దాకా కొనసాగుతుంది.
గత సంవత్సరం దీపావళి రోజుతో పోలిస్తే పిఎం 2.5, పిఎం10కి సంబంధించి సాంద్రత స్థాయి తగ్గింది. నైట్రోజన్ ఆక్సైడ్‌లు, సల్ఫర్ డయాక్సైడ్ సాంద్రతలు సాధారణ రోజు ప్రమాణాలతో పోలిస్తే ఒక మాదిరిగా పెరిగాయి.

**శబ్దం స్థాయి :**

నగరంలో చుట్టు పక్కల 10 స్థానాల్లో స్థాయిలు పర్యవేక్షించబడుతున్నాయి. 24 అక్టోబర్, 2024 శబ్దం స్థాయి దీపావళికి ముందు స్థాయిగా, అక్టోబర్ 31 దీపావళి శబ్దం స్థాయిగా తీసుకోబడింది.
- దీపావళికి ముందు పగటి సమయంలో, దీపావళి సమయంలో శబ్ద స్థాయిలు ఒకే విధంగా ఉన్నాయని గమనించడబడింది. పారిశ్రామిక ప్రాంతంలో దీపావళి ముందు కంటే దీపావళి రోజు రాత్రి విలువ 2.3డిబి ఎక్కువ ఉంది.
- సాధారణ రోజుతో పోలిస్తే దీపావళి సమయంలో వాణిజ్య ప్రాంతంలో శబ్దం స్థాయిలు పగలు, రాత్రి తగ్గాయి.
-సాధారణ రోజుతో పోలిస్తే దీపావళి సమయం లోనివాస ప్రాంతంలో శబ్దం స్థాయిలు పెరిగాయి.
-సాధారణ రోజుతో పోలిస్తే దీపావళి సమయంలో సున్నితమైన ప్రాంతంలో శబ్దం స్థాయిలు తగ్గాయి.
- గత సంవత్సరంతో పోలిస్తే పారిశ్రామిక ప్రాంతంలో పగలు, రాత్రి సమయంలో 10డిబి, వాణిజ్య ప్రాంతంలో శబ్దం స్థాయి పగటి కంటే 4డిబి, రాత్రి సమయంలో 1డిబి వరకు గత సంవత్సరంలో పోల్చినప్పుడు పెరిగాయి. అలాగే నివాస ప్రాంతాలలో శబ్ద స్థాయిలు గత సంవత్సరంతో పోలిస్తే పగలు, రాత్రి సమయంలో 6డిబి వరకూ పెరిగాయి.

# సదర్ సందడి

**-ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు**
**- వైభవంగా సదర్ సమ్మేళనం**


సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్,తదితరులు

**హైదరాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త**

దున్నపోతుల విన్యాసాలు..యాదవుల చిందులతో సదర్ సమ్మేళనం వైభవంగా కొనసాగింది. దీపావళి అనంతరం యాదవులు సంబరంగా జరుపుకునే సదర్ ఉత్సవాలు శనివారం రాత్రి నారాయణగూడలో ప్రారంభమయ్యా యి. అందంగా ముస్తాబు చేసిన దున్నపోతులతో విన్యాసాలు చేయించా రు.నారాయణగూడ లింగంపల్లిలో రాత్రి 8 గంటలకు ఉత్సవాల వ్యవస్థా పకుడు సలంద్రి చౌదరి మల్లయ్యయాదవ్ కుటుంబసభ్యుల పర్యవేక్షణలో యాదవ ప్రతినిధులు సంప్రదాయబద్ధంగా సదర్ పూజలు నిర్వహించి ఉత్స వాలను ప్రారంభించారు. వైఎంసిఎ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక వద్దకు యాదవ సోదరులు ముస్తాబు చేసిన దున్నపోతులను తీసుకొచ్చి ఆశీర్వచనం చేయించారు. సదర్ ఉత్సవాలతో నారాయణగూడ వైఎంసిఎ చౌరస్తా, ఫ్లైఓవర్ రోడ్డు, కాచిగూడ వీరసావర్కర్ చౌరస్తా, ప్రధాన వేదిక ఉన్న బర్కత్‌పుర రోడ్డులోని ఛమన్ చౌరస్తా ప్రజలతో కిక్కిరిసిపోయాయి.

విద్యుత్ దీపాలు, తోరణాలతో అలంకరించిన శకటాలు..వాటిపై అందంగా ముస్తాబై రాజసం ఉట్టిపడే విధంగా నిలబడిన దున్నపోతులు తరలిరా వడంతో ఫ్యాషన్ షో పరేడ్‌ను తలపించింది. శిక్షణ ఇచ్చిన దున్నపోతులతో విన్యాసాలు ప్రదర్శించారు. బ్యాండ్ మేళాలతో భారీ ఊరేగింపులతో పాల్గొన్నారు. ఊరేగింపుల ఎదుట దున్నపోతుల యజమానులు, బంధువులు నృత్యాలు, కర్రసాము, కత్తిసాము చేశారు. వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున సందర్శకులు రావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించారు. ఈ వేడుకల్లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సదర్ ఉత్సవాల సందర్భంగా నారాయణగూడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఫ్లైఓవర్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. రాత్రి తొమ్మిది గంటల తర్వాత కాచిగూడ చౌరస్తా నుంచి చిక్కడపల్లి వైపు వెళ్లే వాహనాలను లింగంపల్లి వైపు నుంచి మళ్లించారు.

## ప్రభుత్వ స్థలంపై అధికార పార్టీ నేతల కన్ను..

**-కోట్లు విలువ చేసే స్థలం కబ్జాపై నేతల అత్యుత్సాహం**
**-రాత్రికిరాత్రే టిప్పర్లతో రాళ్లు.. మట్టితో నింపుతున్న వైనం**
**-గతంలో ఐదు టిప్పర్లు సీజ్ చేసిన పోలీస్ యంత్రాంగం**
**-అయినా తీరుమారని అక్రమార్కుల తీరు..**


కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలం

**నిజాంపేట్, నవంబర్ 2, ప్రభాతవార్త**

కంచె చేను మేసిన చందంగా ఒకవైపు ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి మౌలిక వసతులు కల్పించి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మాటలు చెప్పి గద్దెనెక్కిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు ప్రభుత్వ స్థలాలను యంచక్కా మెక్కేస్తున్నారు. అభివృద్ధి దేవుడెరుగూ కానీ ప్రభుత్వ స్థలాలను మాయం చేసేందుకు వారికి ఎలాంటి అడ్డంకులూ లేకుండా పోతున్నాయి. ప్రజా ప్రతినిధులే అక్రమార్కుల అవతారమెత్తి.. ప్రభుత్వ స్థలాలను మాయం చేస్తున్న తీరు కుత్బుల్లాపూర్‌లో శరమామూలుగా దర్శనమిస్తుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జర్నలిస్టుల కాలనీకి కూతవేటు దూరంలో ఉన్న బాచుపల్లి, నిజాంపేట్ పరిధిలో సర్వే నంబర్ 186లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు ప్రజాప్రతినిధులు తెరచాటునా మట్టుకప్పేస్తున్నారు. రాత్రి అయ్యిందంటే చాలు అటువైపు టిప్పర్ల జోరు కొనసాగుతుంది.వ్యర్థాలు, మట్టి, బండరాళ్లతో పూర్తిగా నింపేస్తూ తెల్లవారు వరకు భూమిని మట్టితో చదును చేస్తూ ఆక్రమణకు సిద్ధం చేసుకుంటున్నారు.

**సీజ్ చేసినా మారని తీరు..**

ఇటీవల కాలంలో సర్వే నంబర్ 186లో జోరుగా మట్టి, రాళ్లతో నింపుతున్నారని వచ్చిన సమాచారం మేరకు బాచుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ఐదు టిప్పర్ లారీలను పట్టుకొని సీజ్ చేసి, కేసులు నమోదు చేశారు. ఇక అంతటితో ఆగకుండా అప్పటి కమీషనర్ ఐదు టిప్పర్లకు రూ. 50వవేల చొప్పున జరిమాన వేశారు. అయినా అక్రమార్కుల తీరు మారకపోవడంతో తిరిగి సమస్య యధాతథంగా మారింది. ప్రభుత్వ స్థలాన్ని బహిరంగంగా కబ్జాకు యత్నిస్తుంటే మరోవైపు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు నిమ్మకునీరెత్తిన్నట్లుగా వ్యవహరిస్తుండడం పట్ల అనేక విమర్శలకు తావిస్తోంది.

**కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలానికి కన్నెం..**

రోజురోజుకు అభివృద్ధిలో విస్తరిస్తున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అక్రమార్కులు ఖాళీగా ఉండే ప్రభుత్వ స్థలాలను మాయం చేసేందుకు ఏ మాత్రం వెనుకంజ వేయడంలేదు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను మాయం చేస్తూ.. తప్పుడు పత్రాలను సృష్టిస్తూ యధేచ్చగా భూములను చేతులు మార్చుకునేందుకు ప్రజాప్రతినిధులే పాడో అక్రమార్కులుగా వ్యవహరిస్తున్నారని బహిరంగంగా చర్చ జరుగుతుంది.

**అధికారులు తీరుపై అనుమానాలు..!**

ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన అధికారులు శరమామూలుగా విధులు నిర్వర్తించడం వెనకా అనేక ప్రశ్నలకు తావునిస్తుంది. గతంలో ఇదే సర్వే నంబర్‌లో ఆక్రమణకు గురవుతుందని తెలిసి వచ్చింది. అయినా తిరిగి అదే పంజాతో అక్రమార్కులు భూమిని మాయం చేసేందుకు పన్నాగం పన్నుతున్నారు. కానీ అధికారులు అప్పుడు.. ఇప్పుడు ప్రేక్షకపాత్రలుగా వ్యవహరించడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటి వరకు ఆ స్థలాన్ని రక్షణ కల్పించేందుకు ఇటు మున్సిపల్ కార్పొరేషన్, అటు రెవెన్యూ అధికారులు చుట్టపు చూపుల్లా వ్యవహరిస్తున్నారే తప్పా ప్రభుత్వ స్థలాలను రక్షణ కల్పించడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**చర్యలు తీసుకుంటాం**
**: ప్రభుదాస్, బాచుపల్లి డిప్యూటీ తహశీల్దార్**

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే చూస్తు ఊరుకోబోం. ఎంతటివారిపైన అయిన చర్యలు తీసుకొని స్థలాన్ని రక్షించేందుకు తగు చర్యలు తీసుకుంటాం. 186లో జరుగుతున్న తీరుపై సమగ్ర విచారణ చేపడుతున్నామని, అందుకు ఆర్ఐకి పలు ఆదేశాలు జారీ చేశామని, త్వరలోనే తగు చర్యలు తీసుకుంటాం.

## దేవాలయంలో మంటలు చెలరేగడంతో కలకలం

**సైదాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త:** సంతోష్‌నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మంటలు చెలరేగడం కలకలం సృష్టించింది. అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు మంటలను ఆర్పి పరిస్థితిని అదుపులోకి తేవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి. సంతోష్ నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలోని అద్దాల మండపంలో ప్రతి శుక్రవారం స్వామి వారి పవళింపు సేవ నిర్వహిస్తారు. అనంతరం ఇదే మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్రేమ్‌లో 108 దీపాలను వెలిగిస్తారు. ప్రతి శుక్రవారం మాదిరిగానే ఈ శుక్రవారం కూడా భక్తులు ఇక్కడ దీపాలను వెలిగించారు. రాత్రి 9 గంటలకు రోజూలాగే దేవాలయాన్ని మూసి తాళాలు వేసి వెళ్లారు. అయితే రాత్రి సుమారు 9.45 గంటల ప్రాంతంలో దేవాలయం లోపల నుంచి మంటలు, పొగ రావడం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే పోలీసులు దేవాలయం వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది దేవాలయం వద్దకు చేరుకుని మంటలు ఆర్పివేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. అగ్నిప్రమాదంలో అద్దాల మండపం పూర్తిగా కాలిపోయింది. సంఘటనా స్థలానికి దేవాలయ పాలక మండలితో పాటు స్థానిక కార్పొరేటర్ చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

## మంటల్లో చిక్కుకున్న కారు

**-ఇద్దరు చిన్నారులకు గాయాలు**

**కుషాయిగూడ,నవంబర్ 2, ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు కారుకు మంటలు అంటుకొని ఇద్దరు చిన్నారులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చర్లపల్లి ఇన్స్పెక్టర్ మే రోజు రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్లపల్లి ప్రాంతంలో గల దేవాలయ ప్రాంగణంలో పార్కింగ్ చేసి ఉన్న వారు దేవాలయం వద్ద వెలిగించిన దీపాలు ప్రమాదవశాత్తు కారు పెట్రోల్ ట్యాంకు అంటుకొని అక్కడే ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులకు మంటలు అంటుకోవడంతో తీవ్ర గాయాలపాలయ్యారు.. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి చిన్నారులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన జశ్విత నాలుగు మహేశ్వరి ఆరు లను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి రామ్మోహన్ పరామర్శించారు. సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. దీపావళి పండుగ రోజు ఇలాంటి దుర్ఘటన జరగడం పట్ల ఆమె తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## ఆర్టీసీ బస్సు ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి

**తార్నాక, నవంబర్ 2 ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి చెందిన విషాదకర సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్ ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన శ్రీకాంత్ కుమార్తె రోహిత (25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంది. శనివారం తార్నాక బస్టాప్ వద్ద తన సోదరినిని కలిసి తిరిగి తన స్కూటీపై హబ్సిగూడ వైపు రిలయన్స్ స్మార్ట్ బజార్ వద్ద నుంచి వెళ్లతుంది. అదే సమయంలో వెనుకనుంచి వేగంగా వచ్చిన కోఠి నుంచి కుషాయిగూడకు వైపు వెళ్లుతున్న ఆర్టీసీ బస్సు ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆమె వెనక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఆర్టీసీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎం రేవంత్ రెడ్డితో ఓ.యూ విసి ప్రొ.కుమార్ భేటీ



**తార్నాక, నవంబర్ 2 ప్రభాతవార్త:**

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.కుమార్ మొలుగారం సీఎం రేవంత్‌రెడ్డితో శనివారం భేటి అయ్యారు. ఈ సందర్భంగా సీఎంను వీసీ ఘనంగా సన్మానించారు. తనపై విశ్వాసంతో వీసీగా నియమించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంతితభావంతో పనిచేస్తానని ఓ.యూను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లతానని చెప్పారు. ఈ సందర్భంగా ఓ.యూ అభివృద్ధికి సహకరించాలని వీసి కుమార్ ఎం.కోరారు. ఓ.యూ ప్రతిష్టను పెంపొందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం హామిన్చారు. వర్సిటీలో విద్యావాతావరణం పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు ఎదుర్కోంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నించాలని చెప్పారు. అదేవిధంగా ఇటీవల నియమితులైన వివిద విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, ఉన్నత విద్యామండలి చైర్మన్ వైస్ చైర్మన్ కూడా సీఎం నివాసంలో భేటి అయ్యారు. ఉన్నత విద్యారంగం, విశ్వవిద్యాలయాల్లో తీసుకురావల్సిన సంస్కరణలపై ఈ సందర్భంగా వారికి సీఎం దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారఉలు వేం. నరేందర్‌రెడ్డి, ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి వెంకటేశం పాల్గొన్నారు.

## స్వర్ణదేవాలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం వేడుకలు



**హైదరాబాద్, నవంబర్ 2,ప్రభాతవార్త :** హరేకృష్ణ స్వర్ణదేవాలయంలో గోవర్ధన పూజ -కార్తిక దీపోత్సవం వేడుకలు శనివారం సాయంత్రం వైభవంగా జరిగాయి. ఉత్సాహభరితమైన వేడుకలు, భక్తిపూర్వక నైవేద్యాలు, విశిష్టమైన సాంప్రదాయాల సమ్మేళనం భక్తులు, సందర్శకుల హృదయాలను ఆకట్టుకుంది. ఉదయం, ఆలయ గోశాలలో, ఆవుదూడలకు కృష్ణ ప్రసాదం స్మరిపంచే "గోపూజ"తో ఈ కార్యక్రమం ప్రారంభం కాగా, సాయంత్రం, వివిధ రకాల ఆహార పదార్థాలు, రంగురంగుల కుకీలు, స్వీట్లు, పండ్లు వంటివాటితో అలంకరించబడిన "అన్నకూట 'దర్శనం భక్తులను మంత్రముగ్దులను చేసింది. ఈకార్యక్రమంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షులు సత్యగౌర చంద్రదాస చేత గోవర్ధన లీల ప్రాముఖ్యతను వివరించే ప్రత్యేక ప్రవచన కార్యక్రమం జరిగింది.

## ఎల్లారెడ్డిగూడ వడ్డెర బస్తీలో తెగిపడ్డ హైటెన్షన్ విద్యుత్ వైర్లు..


నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

**సంజీవరెడ్డి నగర్, నవంబర్ 2, ప్రభాతవార్త**

అమీర్‌పేట ఎల్లారెడ్డిగూడెంలోని వడ్డెర బస్తీలో హైటెన్షన్ విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. దీంతో ప్రజలు భాయాందోళకు గురయ్యారు. గతంలోనూ ఇలాంటి సంఘటనలతో ఓ మహిళ మృతి చెందింది. సమాచారం అందించిన విద్యుత్ అధికారులు సమయానికి రాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పంజాగుట్ట పోలీసులు ఆ ప్రాంతంలో భారీగా మోహరించి, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. శ్రీనగర్ కాలనీ స్టేషన్ ముందు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. శ్రీనగర్ ఎల్లారెడ్డిగూడెంలో హైటెన్షన్ కరెంటు వైర్లు తెగిపడ్డాయి. ప్రభుత్వ స్కూల్‌పై కరెంటు లైన్ తెగిపడింది. ప్రమాదాన్ని గుర్తించిన యాజమాన్యం విద్యర్థులను స్కూల్ నుంచి బయటకు తీసుకొని వచ్చారు. దీంతో విద్యార్థులకు తృటిలో ప్రమాదం తప్పింది. విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య 20 నుంచి 34కేవి హైటెన్షన్‌లైన్ తొలగించాలంటూ ఆందోళన చేపట్టారు. శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు స్థానికుల నిరసన వ్యక్తం చేశారు. దీంతో అక్కడకు పంజాగుట్ట పోలీసులు భారీగా మోహరించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. స్థానికులతో కలిసి సోమాజిగూడ కాంగ్రెస్ కార్పొరేటర్ ఆందోళనకు దిగారు. కాలనీ వాసులు మాట్లాడుతూ ఎల్లారెడ్డిగూడ శ్రీనగర్‌కాలనీలో ఉదయం హైటెన్షన్ కరెంట్ వైర్లు తెగిపడ్డాయి. పెద్ద శబ్దం వచ్చింది భయంతో ఇంట్లో నుండి అందరం పరుగులు తీశామన్నారు. సబ్‌స్టేషన్ పక్కనే ప్రభుత్వ పాఠశాలపై కరెంట్ వైర్ తెగిపడిందన్నారు. అదృష్టం బాగుండి విద్యార్థులకు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు దానికి బాధ్యత వహిస్తారు ? అని ప్రశ్నించారు. జనావాసాల మధ్య ఈ హైటెన్షన్ లైనన తొలగించాలని గతంలో ఎన్నోసార్లు ఆందోళన చేసామన్నారు. శ్రీనగర్ కాలనీ 34కేవీ సబ్‌స్టేషన్ ముందు ఆందోళన చేసాము ఇప్పటివరకు ఎవరు స్పందించలేదన్నారు.

## ఆర్‌టిసి ప్రయాణికులకు కార్తీక మాసం ప్రత్యేక ప్యాకేజీలు : ఆర్.ఎం




**అఫ్జల్‌గంజ్,నవంబర్ 2ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని టి.జి.ఎస్.ఆర్.టి.సి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చినట్లు రంగారెడ్డి జిల్లా టి.జి.ఎస్.ఆర్.టి.సి ఆర్.ఎం, జె.శ్రీలత తెలిపారు.కార్తీక మాసంలో భక్తుల సౌకర్యార్థం అరుణాచలం గిరిప్రదక్షిణయాత్ర,పంచారామాలు దర్శ నం ప్రత్యేకప్యాకేజీలు అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు.అరుణాచలం గిరి ప్రదక్షిణ యాత్రను నవంబర్ 13వ తేదిన కార్తీకపౌర్ణమి సందర్భంగా పటాన్‌చెరువు,రామచంద్రాపురం,బిహెచ్ఇఎల్, మియాపూర్, కె.పి. హెచ్.బి, అమీర్‌పేట్,ఎంజిబిఎస్,జె.బి.ఎస్ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. తిరుగు ప్రయాణం నవంబర్ 16వ తేదిన ఉదయం తిరిగి హైదరాబాద్ చేరుకోవడం,కాణిపాకం,వెలూరు (కరీం నగర్ ) శ్రీనారాయణి అమ్మవారి ఆలయదర్శనం,టిక్కెట్లు బిహెచ్ఇఎల్ నుండి సూపర్‌లగ్జరీ 4000వేలు, రాజధాని బస్సుకు5360 రూపాయలు,ఎంజిబిఎస్ నుండి సూపర్‌లగ్జరీ 3900,రాజధాని బస్సుకు 5230 రూపాయల బస్సుకు టిక్కెట్ ధర,ఎ.టి.బి టిక్కెట్లను లేదా ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చునన్నారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే వివేకానంద్



ఎమ్మెల్యేను కలిసిన స్థానిక ప్రజలు

**పేట్ బషీరాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త**

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి వివేకానందను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గంలో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

## ఎల్‌ఓసి పత్రాలను అందజేసిన కూన శ్రీశైలంగౌడ్

**పేట్ బషీరాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనారోగ్యంతో శస్త్ర చికిత్సం నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరడంతో, ఆమె భర్త మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూన శ్రీశైలంగౌడ్‌ను సంప్రదించి, ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించేందుకు సహాయం చేయాలని కోరారు. తక్షణమే కూన శ్రీశైలంగౌడ్ స్పందించి ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయలు ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన లక్ష రూపాయల ఎల్‌ఓసిని శనివారం కూన శ్రీశైలంగౌడ్ సచివాలయ ఆవరణలో అందజేశారు. ఆపద సమయంలో స్పందించి తక్షణ సహాయం అందించిన కూన శ్రీశైలంగౌడ్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఐకమత్యాన్ని పెంపొందించే పండుగలలో పాల్గొనడం ఆనందంగా ఉంది

**-కాంగ్రెస్ కార్యనిర్వహక కమిటీ సభ్యులు పవన్‌ఖేరా**



,పవన్‌ఖేరా,కోట నీలిమను సత్కరిస్తున్న విశాల్ సుధామ్.

**బేగంపేట నవంబరు 2,ప్రభాతవార్త**

అందరినీ ఒక చోట చేర్చి ఐకమత్యాన్ని పెంపొందించే పండుగలలో పాల్గొనడం అనందంగా ఉంటుందని,ఏఐసీసీ మీడియా ప్రచార విభాగం ఛైర్మన్.కాంగ్రెస్ కార్యనిర్వహక కమిటీ సభ్యులు పవన్‌ఖేరా అన్నారు.బేగంపేట లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్‌సుధాం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో పవన్ ఖేరా,సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్‌ఖేరా మాట్లాడుతూ పండుగలు ప్రతి ఒక్కరిలో నూతనోత్సాన్ని నింపుతాయన్నారు.ముఖ్యంగా దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో చీకట్లను పారదోలి వెలుగులు నింపుతాయన్నారు.కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆనందంతో నిర్వహించుకునేది దీపావళి అన్నారు.సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ మాట్లాడుతూ దీపావళి రోజు అందరినీ ఒకే చోట చేర్చిన విశాల్‌సుధాం ను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నాని అన్నారు.ఇలాంటి కలయిక మత సామరస్యాన్ని పెంపొందిస్తుందన్నారు.ఈ సందర్భంగా నిర్వహకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశాల్ సుధాం పవన్ ఖేరా,కోట నీలిమలను శాలువాలు,బొకేలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన గౌరీశంకర్ గౌడ్ (చింటూ) అభిమానులు పాల్గొన్నారు.

## సర్వేలో “వీరశైవ లింగాయత్ లింగబలిజ”గా రాయించాలి

**-జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్**



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడతున్న ఎంపి సురేష్ షెట్కర్, పటోళ్ల సంగమేశ్వర్ తదితరులు

**హైదరాబాద్, నవంబరు 2,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కులగణన సర్వేలో రాష్ట్రవీరశైవ లింగాయత్ -లింగబలిజలు తప్పకుండా తమ కులం పేరు “వీరశైవ లింగాయత్ లింగబలిజ”గా రాయించాలని జహీరాబాద్ ఎంపి సురేష్ కుమార్ షేట్కార్ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై కరపత్రం అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వీరశైవ, లింగాయత్, లింగబలిజ పేర్లతో రకరకాలుగా ఉన్నాయని దీంతో రాష్ట్రంలోని వారిని వేర్వేరుగా చూసే పరిస్థితి నెలకొంటుందన్నారు. కావున కుటుంబ సర్వేలో వీరశైవ లింగాయత్ లింగబలిజగా రాయించాలన్నారు. ఈసర్వే వల్ల రాష్ట్రంలో ఏవర్గం వారు ఎంతమంది ఉన్నారో తెలుతుందని దీంతో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్, దినేష్‌పాటిల్, హన్మంత్‌రావు పాటిల్, శెట్టి శివకుమార్, రాచప్ప, శివశరణ్, మధు, రఘు, రాకేష్, మహేష్, పృథ్వీరాజ్, శివ, రాజశేఖర్ పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో సదర్ సమ్మేళనం



మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో జరిగిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,నవంబరు 2 ప్రభాతవార్త :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో అఖిల భారత యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పాడి పశువులను పూజించే గొప్ప సంస్కృతి మన దేశంలోనే ఉందని తెలిపారు.యాదవ్ సంఘం తరుపున కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించి మెమోంటోను ప్రధానం చేశారు.యాదవ్ సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిసి ఉద్యమం బలోపేతానికి 5న “మేధోమథన సదస్సు” : ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, సుధాకర్ ముదిరాజ్ తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 2,ప్రభాతవార్త:**

బీసీల ఉద్యమాన్ని పటిష్ఠంగా, నిర్మాణాత్మకంగా మరింత ఉధృతం చేయడానికి ఈనెల 5వ తేదీన బీసీల మేధోమదన సదస్సును కాచిగూడలోని అభినందన గ్రాండ్ హోటల్‌లో నిర్వహించనున్నట్లు బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు శనివారం బి.సి సంక్షేమ సంఘం కార్యదర్శి పి. సుధాకర్ అధ్యక్షత జరిగిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ 5న జరిగే ఈ సదస్సుకు బిసి మేధావులు, లెక్చరర్లు, టీచర్లు, యువకులు, విద్యార్థులు జిల్లా కమిటీలు పాల్గొంటాయని తెలిపారు. ఈసమావేశంలో బిసిల సమస్యలు, కులగణన సందర్బంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై చర్చిస్తామన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న 12 బి.సి కుల పెడరేషన్ల ను బి.సి కార్పొరేషన్లుగా మారాలని పెండింగ్ లో ఉన్న 5వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే మంజూరు చేయాలి డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణం 10లక్షల అందజేయాలన్నారు. అలాగే ఇంజినీరింగ్/ఇంటర్/పి.జి/డిగ్రీ/ఫార్మసీ/ఎంసిఏ/ఎంబిఏ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తి ఫీజుల భరించాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలని కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించి ప్రత్యేకంగా కేంద్ర స్థాయిలో స్కాలర్ షిప్‌లు, ఫీజుల రియంబర్స్ మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి “బి.సి యాక్టు”ను తీసుకరావాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, అనంతయ్య, నందగోపాల్, రాజేందర్, వేముల రామకృష్ణ,ఉదయ్‌నేత, బలరాం, శివ పాల్గొన్నారు.

## విద్యార్థుల మెస్ చార్జీల పెంపు మంచి పరిణామం

**-బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్**



బీసివిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతున్న దృశ్యం

**హైదరాబాద్, నవంబరు 2,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ధరల ప్రకారం గురుకుల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని తాము గత 8 ఏళ్లగా చేస్తున్న పోరాటం నేడు ఫలించిందని విద్యార్థుల మేస్ చార్జీలను ఒకే దఫా 40శాతం పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ తెలిపారు.ఈమేరకు శనివారం హైదరాబాద్‌లో మేస్ చార్జీల పెంపును హర్షిస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ కూడా మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మెస్ చార్జీలను గత ప్రభుత్వం పెంచకపోవడంతో చాలీచాలని ఆహారంతో సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు పస్తులుండి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం దొరకక చాలీచాలని అరకుర వసతులతో తీవ్ర అనారోగ్యానికి లోనయ్యారన్నారు. దీంతో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడిలో రాస్తారోకోలు, తరగతులు బహిష్కరణ వంటి పోరాటాలు చేయడం మూలంగా గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం 40శాతం చార్జీలు పెంచిందన్నారు. అలాగే భవిష్యత్తులో సైతం పెరిగిన ధరల ప్రకారం ప్రతిఏటా ఛార్జీలను పెంచాలన్నారు. ఇదే సమయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల లకు సొంత పవలా నిర్మించాలని మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగన్న, అయిలి వెంకన్న గౌడ్, నీలకంఠేశ్వరరావు, ఇంద్రం రజక, అర్జున్, సుమన్, నరేందర్ మరియు విద్యార్థి యువజన నాయకులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు

**-హాజరైన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ**



చందానగర్‌లో జరిగిన సదర్ ఉత్సవాలలో పాల్గొన్న పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ, స్థానిక నాయకులు, తదితరులు

**శేరిలింగంపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, సోదరభావానికి, మైత్రిబంధానికి ప్రతీకగా సదర్ ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషదాయమని తెలంగాణ రాష్ట్ర పీఏసీ ఛైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని చందానగర్ డివిజన్ గంగారం గ్రామం,అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో పొట్ల చెరువు ఉదయ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పీఏసీ ఛైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్, యంబీసీ ఛైర్మన్ జెరిపేటి జైపాల్,బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్,బలగం హీరో ప్రియదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దీపావళి పర్వదినంలో భాగంగా సదర్ ఉత్సవాలను నిర్వహించుకోవడం ద్వారా సోదరభావాన్ని,మైత్రి బంధాన్ని పెంపొందించుకోవడం జరుగుతుందని, అలయ్,బలయ్ తీసుకుంటూ అందరూ ఆనందంగా గడపటం,దున్నపోతులను ఊరేగిస్తూ వాటితో పలు విన్యాసాలు చేయిస్తూ పశువులను పూలతో అలంకరిస్తూ సమాజానికి మనుషులపట్ల, పశువుల పట్ల ఏ విధంగా ప్రేమ,ఆత్మీయతలను చాటుకోవాలనే గొప్ప మర్మం సదర్ ఉత్సవాలలో దాగిఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నేత రవికుమార్‌యాదవ్,చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, మిర్యాల రాఘవరావు, గంగిరెడ్డి రవీందర్‌రెడ్డి, కాలనీ వాసులు పి. వెంకట్రావు,దినేశ్, దిలీప్,వినీత్, విశాల్, మహేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు ధీటుగా బండ్లగూడను అభివృద్ధి చేశాం : ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

**నార్సింగి, నవంబర్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరానికి ధీటుగా బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేశామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 7,8,12,18.వ,డివిజన్ల పరిధుల్లో రూ.17.36కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజి, కమ్యూనిటీహాల్ భవనాల నిర్మాణంకు మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమీషనర్ శరత్‌చంద్రలతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత కార్పోరేషన్ ఎన్నికల వేళ బండ్లగూడ కార్పోరేషన్ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపించామన్నారు. మంచినీరు, భూగర్భ డ్రైనేజి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రతీ గల్లీలో సీసీ రోడ్డును వేయించామని, ప్రతీ కూడలిలో హైమాస్ట్ లైట్లను అమర్చామని, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, స్మశాన వాటికలు, జిమ్‌లు, అదనపు తరగతి గదులు ఇలా అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడలేదని, కుల,మత,పార్టీలకు అతీతంగా ప్రజల ఇబ్బందుల పరిష్కారమే ధ్యేయంగా పని చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించే వారినే తమ ప్రజా ప్రతినిధిగా ఎన్నుకుంటారని తెలిపారు. నాయకుడంటే ప్రజల మధ్యన ఉంటూ సేవ చేయాలే తప్పా, పదవుల కోసం పాకులాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీలత సురేష్‌గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్, నాయకులు, పలు కాలనీల ప్రతినిదులు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వే సన్నాహక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**కొంపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా కుల గణన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కెవిఆర్ గార్డెన్స్ కొంపల్లి నందు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్‌విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జెడ్పిటీసీ చైర్‌పర్సన్, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి సర్వే కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కుల గణన సర్వేలో అధికారులకు తోడ్పడాలని తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలంగౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు కోలన్ హన్మంత్‌రెడ్డి, జంగయ్య యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, బండి రమేష్, డాక్టర్ జి.వి వెన్నెల, డీసీసీ అధ్యక్షులు కె.ఎం.ప్రతాప్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యురాలు భవాని, జిల్లా నాయకులు బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషి ఆలోచనలు నిరంతరం భవిష్యత్తు గురించే : కె.వి.రమణాచారి



తెలంగాణ బాలోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

**చిక్కడపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త:** ప్రతి మనిషి ఆలోచనలు నిరంతరం భవిష్యత్తు గురించే, ఆ భవిష్యత్తు ప్రణాళికలను అందిపుచ్చుకునేది పిల్లలే వారిని మనం విస్మరించలేమని విశ్రాంత ఐఏఎస్ అధికారి, పూర్వ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ నెల 22, 23 తేదీలలో జరిగే తెలంగాణ బాలోత్సవం నాల్గవ పిల్లల జాతర కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వాన సంఘం చైర్మన్ కూడా అయిన డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. మార్పు ఏదైనా మొదట పిల్లల నుండే ప్రారంభం కావాలని, నేటి బాలలే రేపటి పౌరులు, నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు, ప్రగతి మార్గం శాస్త్ర విజ్ఞానం, ఆ ఆలోచన నుండే తెలంగాణ బాలోత్సవం అంకురించిందన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు సిహెచ్.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ యేడు జరిగే బాలోత్సవంలో 35 అంశాలలో సాహిత్య, సాంస్కృతిక విభాగాలలో పోటీలను నిర్వహిస్తోందని, బాలోత్సవంలో పాల్గొనడం వల్ల పిల్లల్లో వసుదైక కుటుంబ భావనను ప్రోత్సహిస్తోందన్నారు. బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగరం నలుమూలల నుంచి వేలాది మంది బాలబాలికలు రెండు రోజుల పాటు సుందరయ్య విజ్ఞానకేంద్ర ఉద్యానవనంలో పిల్లలు నాట్యమయూరాలై, సీతాకోక చిలుకల్లా విహరించే బాలబాలికల ప్రాంగణమంతా శోభయమానం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘంప్రదాన కార్యదర్శి ఎన్.సోమయ్య, కోశాధికారి బుచ్చిరెడ్డి, సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కార్యదర్శి ఎస్.వినయకుమార్, తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షురాలు కె.సుజావతి, కవయిత్రి రుపారుక్మిణి, నృత్యగురువు ఇందిరాపరాశరం, నాటక గురువు శాంతారావు పాల్గొన్నారు.

## సముద్రాల సుభాషితాలు ఆణిముత్యాలు

**-పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలిదండ నిత్యానందరావు**



ఆణిముత్యాలు అనువాద గ్రంథం ఆవిష్కరిస్తున్న నిత్యానందరావు, కమలాకరశర్మ, కె.వి.రమణాచారి శరకోపాచార్య తదితర అతిథులు

**నాంపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త :** మంచిగా జీవించడానికి హేతుకరమైనవి, ప్రోత్సహించేవి, ప్రచోదనం చేసేవి సత్‌గ్రంథాలు, సుభాషితాలు, పెద్దలవాక్కులని.... అలాంటి నూరు వ్యాసాలు తీసుకొని ఆణిముత్యాలు పేరుతో సముద్రాల శరకోపాచార్య వారు ఈ గ్రంథాన్ని వ్రాసారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలిదండ నిత్యానందరావు అన్నారు. నిరంతరం మంచిని స్మరించుకోవాలి.... దాన్ని ఆచరించడానికి కృషిచేయాలి.... నిరంతరం మంచి భావాలతో విహరించాలి.. మంచిగా ఉండడమన్నది జీవినవిధానం.... చిట్టచివరిదాకా మంచిగా జీవించాలన్నారు. పరమపదానికి తీసుకోపోతే అతి ముఖ్యమైన సంస్కారశీలురు మిత అయ్యవార్లు-నిత్యవైష్ణవులని కొనియాడుతూ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఎంతో ఆనందం కలిగిందన్నారు. సంస్కారమన్నది అంతర్గతం పెంపొందించుకోవాలి తప్ప ఒకరి నుండి వచ్చేది కాదని మనకు తెలియకుండా సుశబ్ధం ద్వారా బయటపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర మిత అయ్యవార్ (నిత్య వైష్ణవ) సంఘం హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆణిముత్యాలు అనువాద గ్రంథ ఆవిష్కరణ, అంకితోత్సవము ఘనంగా జరిగింది. ఆచార్య సాగి కమలాకరశర్మ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలిదండ నిత్యానందరావు విశిష్ట అతిథి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, ఆత్మీయ అతిథులు డా. శ్రీరంగాచార్య, లక్ష్మీనాథాచార్య, సముద్రాల శరకోపాచార్య, ఆచార్య మాధుసూధన్, తిరుక్కోవెల సత్తయ్య తదితరులతో కలిసి ఆణిముత్యాలు అనువాద గ్రంథంను ఆవిష్కరించి తొలిప్రతిని డా. కె.వి.రమణాచారికి అందజేసి అంకితోత్సవం కావించి ప్రసంగించారు. గ్రంథ స్వీకర్త డా. కె.వి.రమణాచారి తన స్పందనలో శ్రీమాన్ సముద్రాల శరకోపాచార్య వారి కృతిని స్వీకరించడం ఒక వరంగా భావిస్తున్నానని అన్నారు.

## ‘మధురోహాలు’ కవితా సంపుటిపై చర్చాగోష్ఠి

**చిక్కడపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త:** ఈ నెల నాల్గవ తేదీన ప్రసిద్ద కవి డాక్టర్ ఎంకె.రాము రచించిన ‘మధురోహాలు’ కవితా సంపుటిపై చర్చాగోష్ఠి ఉంటుందని ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి నిర్వాహకులు జె.నరసింహారావు వివరించారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగేఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి పాల్గొంటారని, సాహితీవేత్త డాక్టర్ టి.గౌరీ శంకర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రచయిత సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, నేటినిజం పత్రిక సంపాదకులు బైస దేవదాస్, ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ నరసింహప్ప సంపుటిని సమీక్షిస్తారని, తొలుత కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుంది.

## త్రినాథరావు భక్తి గీతాల గాన సమ్మోహనం

**-‘భక్తి గాన సుధాకర’ బిరుదు ప్రదానం-హాజరైన జస్టిస్ భవానీ ప్రసాద్**

**చిక్కడపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త:** ‘స్వరకిన్నెర’, ప్రముఖ గాయకుడు చింతపూడి త్రినాథరావు ఏకగళ గానంతో శ్రోతలను సమ్మోహితును చేశారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో శ్యామా గాయత్రి మ్యూజిక్ అకాడమి నిర్వహణలో చింతలపూడి త్రినాథరావు జన్మదినోత్సవం సందర్భంగా భక్తిగీతాలను రసప్రవాహంగా మూడుగంటల పాటు గానం చేసి శ్రోతల ప్రశంసలందుకున్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ త్రినాథరావు డెబ్బైపై బడిన వయస్సులోనూ గళంలో జీర లేకుండా హాయిగా పాడటం ఆయనలోని శక్తికి నిదర్శనమన్నారు. ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ త్రినాథరావు నిరంతరం గాన సాధన చేయడం వల్ల ఆయనకు వయస్సు మీద పడదన్నారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, నిర్మాత రామసత్య నారాయణ, గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు తమ అభినందనలు తెలిపారు. సంస్థ నిర్వాహకురాలు, గాయనీ చిల్లా శివపార్వతి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో త్రినాథరావును అతిథులు భక్తిగాన సుధాకర బిరుదుతో సత్కరించారు.

## మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన



వాల్‌పోస్టర్‌ను విష్కరిస్తున్న ఇన్స్‌పెక్టర్ రుద్వీర్‌కుమార్ ఇతర అధికారులు

**నాచారం, నవంబర్ 2 ప్రభాతవార్త:** నాచారం ఐడిఏలో ఉన్న ఎల్మోటీ ఆల్టర్నేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉద్యోగులతో నాచారం ఇన్స్‌పెక్టర్ రుద్వీర్‌కుమార్, టిఎస్...నాబ్ ఇన్స్‌పెక్టర్లు రాంప్రసాద్, ప్రవీణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులకు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాణ కల్పించారు. మత్తుపదార్థాల వల్ల వచ్చే అనర్థాలపై ఉద్యోగులకు అవగాణ కల్పించారు.

## తార్నాక జంక్షన్ త్వరలో ప్రారంభం

**-డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**

**తార్నాక, నవంబర్ 2 ప్రభాతవార్త:**

ఎన్నో ఏళ్ల తార్నాక సమస్యకు పరిష్కారం లభించబోతుందని, త్వరలో తార్నాక జంక్షన్‌కు మోక్షం కల్గుతుందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆమె శనివారం క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే తార్నాక జంక్షన్‌ను తెరిచేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవడం వెనుక తాను పలు మార్లు పోలీసు ఉన్నతాధికారులకు సమస్యను తీసుకెళ్లడం జరిగిందన్నారు. నగర పోలీస్ కమీషనర్‌కు, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు పలు మార్లు లెటర్లు రాయడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన అధికారులు ఎట్టకేలకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి వెళ్లారని చెప్పారు. త్వరలో తార్నాక జంక్షను తెరుబోతున్నట్లు చెప్పారు.



సమాధుల పండుగ నిర్వహిస్తున్న క్రిస్టియన్స్

## అనిల్ కుమార్‌యాదవ్‌ను విమర్శించే అర్హత పాడి కౌశిక్‌రెడ్డికి లేదు

**-టిపిసిసి కార్మిక శాఖ కార్యదర్శి వి.వి.రవీంద్రనాయుడు**

**చిక్కడపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌లను విమర్శించే అర్హత ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి లేదని టిపిసిసి కార్మిక శాఖ కార్యదర్శి వి.వి.రవీంద్రనాయుడు పేర్కొన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జన్వాడ ఫామ్‌హౌజ్ రేవ్‌పార్టీని గృహప్రవేశం పార్టీగా మాజీ మంత్రి కెటిఆర్ ప్రజల్ని ప్రభుత్వాన్ని తప్పుదోడ పట్టిస్తున్నారని అన్నారు. పాడి కౌశిక్‌రెడ్డి నేరచరిత్ర ఉందని, అందుకే గవర్నర్ కోటాలో ఆయన ఎమ్మెల్సీ పదవిని గవర్నర్ తిరస్కరించడం జరిగిందని, అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించకపోతే కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకుంటానని ప్రజల్ని బెదిరించి ఓట్లు వేయించుకుని గెలిచిన చరిత్రను ఆయన మరిచిపోయి కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో, నిస్వార్థంగా పనిచేసిన అనీల్‌కుమార్ యాదవ్, బల్మూరు వెంకట్‌లను విమర్శించడం సిగ్గుచేటన్నారు. రాజకీయ లబ్ధికోసం కెటిఆర్, కెసిఆర్‌ల మెప్పుకోసమే కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నారని, జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో కెటిఆర్ బావమర్ది గృహప్రవేశం చేసుకుంటే ఆ కార్యక్రమానికి భావ కెటిఆర్ అతడి భార్య ఎందుకు ఆ పార్టీలో పాల్గొనలేదని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో మంత్రివర్గం సమిష్టి నిర్ణయాలు కొనసాగుతున్నాయని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్రను పోషించకుండా ప్రజల్ని తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తోందన్నారు. మూసీనదీ ప్రక్షాళన వల్ల పేద ప్రజల జీవితాలు మారుతాయని, అక్కడి బాధితులకు ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డిహెచ్.ఉమేశ్, సి.రఘునందన్‌రావు, నాయకులు సత్యనారాయణ, పి.సత్యనారాయణ, జానకీ శ్రీనివాస్, వహీద్ హుస్సేన్, నరేందర్‌రెడ్డి, ఎ.జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కైలాస్‌హిల్స్ రోడ్డు సమస్య పరిష్కరించండి

**-సుమారు ఐదువేల కుటుంబాల మొర**

**కుత్బుల్లాపూర్, నవంబరు 2 ప్రభాతవార్త**

గాజులరామారం సర్కిల్ కైలాస్‌హిల్స్ రోడ్డుకు సంబంధించి పది కాలనీల ప్రజలను ఇబ్బందుకు గురిచేస్తున్న రోడ్డుసమస్య పరిష్కారానికి తక్షణం చొరవ చూపాలని కైలాస్‌హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం గాజులరామారం టౌన్‌ప్లానింగ్ అధికారులకు, స్థానిక శాసన సభ్యులు కె.పి.వివేకానంద్‌కు ఈమేరకు లిఖితపూర్వకంగా విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి మాట్లాడుతూ సుమారు ఐదువేల కుటుంబాలు, వాహనదారులకు, పాదచారులకు పెట్రోల్‌బంక్ సమీపంలో రోడ్డు ఉన్నా అడ్డుగా నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. బాత్‌రూమ్‌ల నిర్మాణాలతోపాటు ఇతరత్రా నిర్మాణాల కోసం బహుళ అంతస్తుల భవననిర్మాణ దారులు చేస్తున్న అడ్డంకులతో ఐదువేల కుటుంబాలు రహదారి లేక ఇబ్బందికి గురవుతున్నట్లు కైలాస్‌హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.యాదయ్య తెలిపారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైలాస్‌హిల్స్, ఐశ్వర్య ఎస్టేట్స్, మల్లారెడ్డిఫేజ్-2, ప్రాగాటూల్స్, తిరుమల హిల్స్‌కాలనీ, షిర్డీహిల్స్ కాలనీ, సంస్కృతి కాలనీ, సెవెన్‌హిల్స్‌కాలనీల ప్రజలు రోడ్డునిర్మాణం మూసివేసిన సందర్భంగా తీవ్ర ఇబ్బందుకు గురవుతున్నట్లు తెలిపారు. మెయిన్ 60ఫీట్ల రోడ్డు అల్ట్రా హై ఓల్టేజ్‌ఎలక్ట్రిక్ ట్రాన్‌మిషన్ లైన్లు మూసివేయటం, మల్టీఫెక్స్ నిర్మాణాలు సర్వేనెంబరు 28లోని భారత్‌పెట్రోల్‌బంక్ సమీపంలో వుండటంతో చిన్నపిల్లలు, వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణం సుమారు ఐదువేల కుటుంబాల సమస్యపరిష్కారానికి అధికారులు తక్షణం చొరవ చూపాలని విజ్ఞప్తిచేశారు.

## డిసిపి రష్మిపెరుమాల్‌కు అభినందనలు

**కంటోన్మెంట్,నవంబర్ 2 ప్రభాతవార్త:**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర మండలం డిసిపి సదనా రష్మి పెరుమాల్‌ను శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గం 4వ వార్డు పికెట్‌కు చెందిన బిఆర్ఎస్ నేత ఏ.ఎల్. ఆనంద్,ఆధ్వర యంలో డిసిపికి పుష్పగుచ్చం అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రోషన్,శత్రు, దప్పులు శేఖర్,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సంప్రదాయాలకు ప్రతిరూపాలు : ఎండి శ్రీనివాస్



ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎండి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రియాంక సింగ్ తదితరులు

**మలక్ పేట ,నవంబర్ 2, ప్రభాతవార్త:** పండుగలు సంప్రదాయాలకు ప్రతిరూపాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎండి శ్రీనివాస్, ప్రిన్సిపల్ ప్రియాంక సింగ్ లు పేర్కొన్నారు. ముసారాంబాగ్ శాలివాహన నగర్ లోని పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు మన పండుగలు, వాటి ప్రాముఖ్యత గురించి తెలుస్తుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటి గురించి విద్యార్థులకు వివరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు అన్ని అంశాల గురించి అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఐక్యతను చాటుతాయి




నారాయణ కాన్సెప్ట్ స్కూల్‌లో క్రీడలు ప్రారంభిస్తున్న జి.ఎం. గోపాల్ రెడ్డి తదితరులు.

**వనస్థలిపురం. నవంబరు. 2. ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లోని రంగారెడ్డి కాలనీలో గల నారాయణ కాన్సెప్ట్ స్కూల్లో క్రీడో స్తవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను పాఠశాల జి.ఎం. గోపాల్ రెడ్డి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసం తో పాటు ఐక్యతను చాటుతాయన్నారు. ఏ.జి.ఎం. రవీంద్ర బాబు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల లో దాగివున్న నై పుణ్యాన్ని వెలికితీస్తాయన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనుసింగ్ మాట్లాడుతూ విద్యార్థుల కు విద్యతో పాటు క్రీడలలో తమ పాఠశాల ప్రోత్సాహిస్తుందన్నారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు నవంబరు 14 బాలల దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ స్వప్న, వైస్ ప్రిన్సిపాల్ లు స్వర్ణవల్లి, పద్మజ, ఏ.ఓ. రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు. విద్యార్థులు. పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎనలేనిది : ఎమ్మెల్యే బలాల




కరుణాకర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

**మలక్‌పేట నవంబరు2, ప్రభాతవార్త :** మలక్‌పేట ఏరియా ఆసుపత్రి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే బలాల అన్నారు. ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కరుణాకర్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కరుణాకర్ దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కరుణాకర్ రిటైర్మెంట్ అయిన ఆయన సేవలు వినియోగించుకుంటామన్నారు. శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. వయస్సు కు రిటైర్మెంట్ ఉంటుంది కానీ పనికి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్, సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యామ్, ఆర్ఎంఓ సురేష్, డాక్టర్లు లింగం, మల్లికార్జునప్ప ,సిబ్బంది, పాల్గొన్నారు.

## దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపిన కుర్మ సత్తయ్య



**తుర్కయంజాల్ నవంబరు2, ప్రభాతవార్త :** దీపావళి పండగ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజవకర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి నూతనంగా నియమితులైన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య శాలువాలు కప్పి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుల గణనలో ఓబీసీ గణన చేర్చడం అభినందనీయం : వక్కలంక

**ఎల్.బి.నగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్న నేపథ్యంలో కేంద్రంలో ఓబీసీ గణన చేర్చాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి, బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వం చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తుందని రేవంత్‌రెడ్డి ప్రకటించడం అభినందనీయమన్నారు. తెలంగాణలో జరిగే కుల గణన అన్ని రాష్ట్రాలకు ఓ కనువిప్పు కావాలని అన్నారు. కులగనన విషయంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు.

## నేడు ఆస్మాన్‌ఘాడ్ విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల దినోత్సవం : డిఇ విష్ణువర్ధన్ రెడ్డి

**మలక్ పేట ,నవంబర్ 2, ప్రభాతవార్త:** మలక్ పేట్ ఆస్మాన్‌ఘాడ్ విద్యుత్ కార్యాలయంలో ఆదివారం ఉదయం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆస్మాన్ ఘాడ్ విద్యుత్ శాఖ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి, ఎడిఇ వినోద్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. విని యోగదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గుర్రపు డెక్క తొలగించే ఆధునిక మిషన్ ఇవ్వాలని హెచ్ఎండిఎకు సబితారెడ్డి సూచన



గుర్రపు డెక్కతో నిండిన చెరువులను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుర్రపు డెక్కతో నిండి దుర్వాసనతో దోమలకు ఆవాస కేంద్రంగా మారిన జిల్లెలగూడ చందన చెరువు, మీర్‌పేట్ మంత్రాల చెరువు, మీర్‌పేట్ పెద్ద చెరువుల నుండి గుర్రపు డెక్క ఆకును తొలగించడానికి అవసరమయ్యే ఆధునిక మిషన్‌ను కార్పొరేషన్‌కు అందజేయాలని మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హెచ్ఎండిఎకు సూచించారు. ఈ మేరకు ఆమె హెచ్ఎండిఎ కమీషనర్‌కు ఒక లేఖ రాశారు. శనివారం ఆమె మీర్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్ తదితరులతో కలిసి గుర్రపు డెక్క ఆకుతో నిండిన చెరువులను సందర్శించారు. కాగా చెరువులను పరిశీలించిన ఆమె గుర్రపు డెక్క ఆకు కారణంగా ఇక్కడికి వచ్చే ప్రజలకు, పరిసర ప్రాంతాల వారికి ఇబ్బందులు కలుగుతున్నా ఆకును తొలగించకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో చాలా సార్లు చెరువుల నుండి గుర్రపు డెక్కను తొలగింపజేశానని గుర్తు చేశారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న పనులను కార్పొరేషన్ యుద్ధప్రాతిపదికన చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. అయితే కార్పొరేషన్‌కు గుర్రపు డెక్క ఆకు తొలగించే మిషన్ అవసరమని గుర్తించిన ఆమె హెచ్ఎండిఎ వాటర్ హైజనిక్ రిమూవల్ మిషన్‌ను మీర్‌పేట్‌కు ఇవ్వాలని సూచిస్తూ హెచ్ఎండిఎ కమీషనర్‌కు లేఖను పంపారు. చెరువుల సందర్శన కార్యక్రమంలో డిఇ వెంకన్న, ఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, మహిళాధ్యక్షురాలు జమాల్‌పూర్ సునీత, నాయకులు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిద్దాల భరత్‌లతో పాటు బోయపల్లి శేఖర్‌రెడ్డి, రమణ్, జంగయ్య, వీరురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని కళాశాలపై న్యాయ పోరాటం చేస్తాం : న్యాయవాది నరేష్



కళాశాల నుండి సర్టిఫికెట్లు ఇప్పించిన హైకోర్టు న్యాయవాది దృశ్యం

**కుషాయిగూడ, నవంబర్ 02 ప్రభాతవార్త:** ఫీజుల కోసం విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపడం చట్టరీత్యా నేరమని అందుకు తమ విద్యార్థుల తరఫున ఉచితంగా న్యాయపోరాటం చేస్తామని హైకోర్టు ప్రముఖ న్యాయవాది సుంకరి నరేష్ పేర్కొన్నారు. బిఫార్మసీ విద్యార్థిని తన్నేరు అంజలి ఇంటర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ పూర్తిచేసి నెలలు గడుస్తున్నా తన్నేరు అంజలి అనే విద్యార్థినికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాల యజమాన్యం నుంచి హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ శనివారం సర్టిఫికెట్లు ఇప్పించారు. వివరాల్లోకి వెళితే రాంపల్లి కి చెందిన తన్నేరు అంజలి 2022-24 సంవత్సరంలో తార్నాక ఐ.ఎస్.ఓ కాలేజీ లో ఇంటర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ పూర్తీ చేసింది అప్పటి నుంచి ఆమెకు సంబంధించిన ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు వెనక్కి తిరిగి ఇవ్వమని సదరు కాలేజీ యాజమాన్యాన్ని కోరింది . ప్రభుత్వం నుండి వారికీ రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించలేదన్న సాకుతో ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. హైకోర్టు న్యాయవాది, వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకర నరేష్ ఇటువంటి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు అండగా నిలవడం కోసం తన స్వంత ఖర్చుతో నిరంకుశత్వపు పోకడలు అవలంభిస్తున్న కాలేజీలపై హైకోర్టులో కేసు వేసి పోరాడి విద్యార్థులకు అండగా నిలబడుతున్న విషయం తెలుసుకున్న ఆమె కాళోజి యూనివర్సిటీ లో డిగ్రీ కోర్స్ చేయాలంటే సర్టిఫికెట్స్ ఇవ్వాల్సిన చివరి తేదీ బుధవారం కావడం తో ఆయనను ఆశ్రయించింది. ఈ విషయమై ఉన్నతాధికారులతో కాలేజీ యాజమాన్యం తో మాట్లాడి విద్యార్థినికి శనివారం ఒరిజినల్ సర్టిఫికెట్లను అప్పగించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆనందం వ్యక్తం చేస్తూ సుంకర నరేష్ చేస్తున్న సేవలు నేటి విద్యార్థి లోకానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని తండ్రి నర్సింగ్ రావు , న్యాయవాది అరుణ్ పాల్గొన్నారు

# యాదవుల ఐక్యతకు నిదర్శనం సదర్ : ఈటల



సదర్‌లో పాల్గొన్న ఈటల రాజేందర్, మధుయాష్కిగౌడ్, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, సురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:** నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్‌యాదవ్, చింతల కిరణ్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సదర్ ఉత్సవాల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, టీపీసీసీ ప్రచారకమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశువు సంపదను ప్రతిబింబిస్తూ ప్రతి యోట కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. అధికారికంగా సదర్ సమ్మేళనం నిర్వహించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాదు శివారు ప్రాంతాల అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకం అన్నారు. సదర్ అనేది యాదవుల ఖదార్ అని అందుకే ప్రతి దీపావళి పండుగ సందర్భంగా సదర్ ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, వస్పరి మల్లేష్, సతీష్‌యాదవ్, నరేష్‌గుప్త, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెలగూడలో ఘనంగా యాదవ్ సదర్ మేళా



సదర్ మేళాకు హాజరైన తీగల, చల్లా, దశరథ తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ లలితానగర్ చౌరస్తాలో శుక్రవారం రాత్రి యాదవుల సదర్ మేళా ఘనంగా జరిగింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో బచ్చనమోని రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సదర్ మేళా సభకు మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు సిద్దాల దశరథ, కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ఛైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, జెనిగె జంగయ్య యాదవ్, ఆవుల సత్తయ్య యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు యాదవుల సదర్ మేళా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి కిరణ్ గౌడ్, కోడూరు సోమేశ్వర్, సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు ఉప్పు రమేష్, ఫైట్ మాస్టర్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లెలగూడ కాలనీల్లో సదర్ మేళా

జిల్లెలగూడలోని దాసరి నారాయణరావు కాలనీ, లక్ష్మీ నర్సింహహిల్స్ కాలనీ, మిథిలానగర్, వివేకానంద చౌరస్తాలలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవుల సదర్ మేళా కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో అఖిల భారత యాదవ మహాసభ ఉపాధ్యక్షుడు, మీర్‌పేట్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ యాదవ్, కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్‌కుమార్, కర్మన్‌ఘాట్ టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, జిల్లెలగూడ టెంపుల్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, భీమరాజు బిక్షపతి, దయానంద ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతను పాటించి పనులను వేగంగా పూర్తి చేయాలి



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, నవంబరు 2 ప్రభాతవార్త:** భూగర్భ డ్రైనేజీ పనుల్లో నాణ్యతను పాటించడంతో పాటు వేగవంతంగా పూర్తిచేయాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... లెవెల్స్‌ను సరిచూసుకుని భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. పనులను పూర్తిచేసిన తరువాత రోడ్లకు మరమ్మతులు పూర్తిచేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజరు వాహని, సూపర్‌వైజర్ బాలునాయక్, కాలనీవాసులు నర్సింహారావు, యాదగిరి, పారందమహేష్ పాల్గొన్నారు.

## 420 హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి : ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ

**ఎల్.బి.నగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచాక పాలన కు చెరమ గీతం పాదాలను ప్రజల తరుపున ,ప్రజల గొంతుగా చేయబోయే పాదయాత్రకు తన సంపూర్ణ మద్దతు ఉంటుంది అని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. మోసపూరిత 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏ ఒక్క హామీలు అమలు చేయలేదు అన్నారు. హైడ్రా పేరిట అమాయక ప్రజల పై బుల్డోజర్ లు పంపి వారి బతుకులను రోడ్డు పాలు చేసింది అని అన్నారు. మూసి ప్రక్షాళన పేరిట లక్షల కోట్లు దోసి ఢిల్లీ కి కప్పం కట్టేందుకు రేవంత్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది అని అన్నారు. గత 10 యేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో నీ అన్ని వర్గాల ప్రజలు సంతోషం గా ఉన్నారు అని అన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, ఉద్యోగస్తులు ఎవరు కూడా సంతోషంగా లేరు అని , ఇలాంటి సందర్భాల్లో కేటీఆర్ పాదయాత్ర చేయడం ప్రజల తరుపున ప్రభుత్వం పై పొరడడం ప్రజలందరూ మంచి నిర్ణయం అని స్వాగతిస్తున్నారు అని అన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులతో తాను కూడా కేటీఆర్ పాదయాత్రలో ఆసాంతం పాల్గొంటానని వెల్లడించారు.

## జనప్రియాలో పార్కింగ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

**సరూర్‌నగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జనప్రియా మహానగర్‌లో 5వ బ్లాక్ లో పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి షెటర్స్ నిర్మిస్తున్నందున వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ పి.విజయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో 5వ బ్లాక్ నివాసులు కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు కమీషనర్ జ్ఞానేశ్వర్‌ను కలిసి గత ఏప్రిల్ నెలలో చేసిన ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా తాము జనప్రియాలో నివాసం ఉంటున్నామనీ అయితే కొందరు తమ బ్లాక్ కింద పార్కింగ్ కోసం ఉన్న స్థలాన్ని ఆక్రమించి మడిగెలు వేస్తున్నారని వివరించారు. ఈ మేరకు విచారణ జరిపి బ్లాక్ నివాసులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఉప్పల



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:** విద్యార్థులు అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించి ప్రభుత్వ పాఠశాలకు పేరు తేవాలని సూచించారు. ప్రో కబడ్డీ జూనియర్స్‌లో తెలంగాణలో గ్రూప్ సి విభాగంలో చాంపియన్‌గా నిలిచి త్వరలో పూణె వేదికగా జరిగే జాతీయ స్థాయి ప్రో కబడ్డీ పోటీలకు వెళ్తున్న నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అభినందన సభలో శ్రీనివాస్‌గుప్త ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ నాగోల్ ప్రభుత్వ పాఠశాల కబడ్డీ క్రీడాకారులు ప్రో కబడ్డీ జూనియర్స్‌లో చిచ్చర పిడుగులా పాల్గొని స్టేట్ లెవల్‌లో విజయం సాధించారని, జాతీయ స్థాయి ప్రో కబడ్డీలో విజయం సాధించి తెలంగాణ రాష్ట్రానికి, పాఠశాలకు పేరు తేవాలని అన్నారు. క్రీడాకారులకు తన సహకారం ఎల్ల వేళలా ఉంటుందని అన్నారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో పదికి పది గ్రేడ్ మార్కులు సాధించిన వారికి రూ.10వేల నగదు, గోల్డ్ మెడల్‌తో సత్కరిస్తనని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కందికంటి ఖన్నా గౌడ్, కార్యదర్శి మేకల సత్యనారాయణ, పాఠశాల హెడ్‌మాస్టర్ లక్ష్మీదేవి, ఫిజికల్ డైరెక్టర్ శంకర్ నాయక్, మమత, రవికుమార్, శంకర్‌నాయక్, విమల, వెంకటేష్, శ్రీదేవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు : నర్సింగరావు

**మన్సూరాబాద్, నవంబర్ 2 ప్రభాతవార్త:** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ నరసింహారావు నారాయణ స్కూల్స్ ఏటీఎం హేరాంబార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ శివగంగకాలనీలోని నారాయణ స్కూల్లో శనివారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిప్రసాద్, నరేష్, పద్మ, సంధ్య, తార ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



సీఎం రిలీఫ్ ఫండ్‌ను లబ్దిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

**నేరేడ్‌మెట్, నవంబర్2, ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్‌కు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న పద్మకు రూ. 15,500లు, శ్రీనివాస్‌కు రూ. 60వేలు, హిమబిందుకు రూ. 42వేలు, రత్న మాణిక్యంబకు రూ. 32,500లు, మాధవన్‌కు రూ. 60వేలను ల చెక్కులను ఆయన అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు అర్హులైన వారి కోసం తమ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేసి ఇద్దరు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తులసి సురేష్, కార్యదర్శి బాలక్రిష్ణ గుప్తా, బాధితకుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## న్యూ అంబేద్కర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, నవంబర్ 2 ప్రభాతవార్త:** న్యూ అంబేద్కర్ నగర్‌లో కాలనీలో శనివారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ న్యూ అంబేద్కర్‌నగర్‌లో డ్రైనేజీ లైను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా మంచినీటి సరఫరా కోసం కొత్తపైపులైన్లను వేయడం జరిగిందన్నారు. పనులు పూర్తి అయిన వెంటనే సీసీ రోడ్లను ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, రవి, అశోక్, నర్సింగ్‌రావు, కాలనీ వాసులు అంజి, షర్ఫుద్దీన్, వర్క్ఇన్స్ పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు



**ఉప్పల్, నవంబరు 2 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కళాభూమి నృత్య సంస్థ గురువు శ్రీవల్లిరావువ శిష్య బృందంచే కూచిపూడి, భరత నాట్య ప్రదర్శన నిర్వహించారు. కూచిపూడి నృత్యంలో శ్రీ విఘ్నరాజంభజే, మూషిక వాహన, బ్రోనగరం, మహేశ్వరి, మహాకాళి, కృష్ణశబ్దం, రాజశ్రీ తిల్లాన, శివాష్టకం అంశాలను ప్రదర్శించారు. భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, అలరింపు, జతిస్వరం, రామదాసు కీర్తన, రామ భజన, మూషిక వాహన అంశాలను కళాకారులు లౌక్య, తనుశ్రీ, అద్య, వృందా, రితిక, రుహిక, కీర్తి, శ్రీకృతి, మోక్ష, మహేశ్వరి, షణ్ముఖి తదితరుల తమ ప్రదర్శనలో ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నారు.

## నెమలిని చాదర్ ఘాట్ పోలీసులకు అందజేత



నెమలిని పోలీసులకు అప్పగిస్తున్న స్థానికులు

**మలక్ పేట్, నవంబర్ 2, ప్రభాతవార్త:** చాదర్ ఘాట్ అజంపుర జనవాసాల మధ్య జాతీయ పక్షి నెమలి వచ్చింది. దీంతో ఈ విషయాన్ని గమనించిన స్థానిక పాన్ షాప్ నిర్వాకులు మహమ్మద్ అంజద్ గమనించి నెమలిని పట్టుకుని చాదర్ ఘాట్ పోలీసులకు అప్పగించారు. నెమలి ఎక్కడి నుంచి జనావాసాలకు వచ్చిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. జాతీయ పక్షి నెమలిని అటవీ అధికారులకు అప్పగించ నున్నట్లు చాదర్ ఘాట్ పోలీసులు తెలిపారు.

## కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



కార్తీక మాస కోటి దీపోత్సవం కరపత్రం ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు.

**వనస్థలిపురం నవంబరు. 2. ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్లోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ లో శ్రీ రేణుక రాజేశ్వరి శక్తి పీట్టం ,జగన్మాత సేవలో మొల్లూరి నవీన్ శర్మ నేతృత్వంలో ఆర్కా ఇంటర్నేషనల్ స్కూల్ ఆద్వర్యంలో నిర్వహించనున్న కార్తీక కోటి దీపోత్సవం కార్యక్రమం కరపత్రాన్ని బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈనెల 11 న సాయంత్రం 5 గంటలకు అల్మాస్ గూడ లో నిర్వహించే కార్తీక కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్కా స్కూల్ చైర్మన్ ఏను గు సింధు తిరుమల రెడ్డి, శక్తి పీట్టం సభ్యులు బాకారం నర్సింహా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మల్లేష్, హర్ష తదితరులు పాల్గొన్నారు

## మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు : బన్నాల గీత



కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాలాజీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు

**ఉప్పల్, నవంబరు 2 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీలో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కాలనీ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, కార్యదర్శి కవిన్ కెనడీ, సంయుక్త కార్యదర్శి శశికుమార్‌లు ఆమెకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీలో రోడ్లపై చెత్తాచెదారం పేరుకునిపోతుందని, ఖాళీ స్థలాలలో బెంచీలు వేయించాలని కోరారు. చెత్త పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పలు చోట్ల నీటి లీకేజీలు అరికట్టాలని వారు కోరారు. సీనియర్ సిటిజన్ భవనం నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.

## కురుమనగర్‌లో ఘనంగా సదర్ సమ్మేళనం



ఉప్పల్ కురుమనగర్‌లో జరిగిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, నవంబరు 2 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ కురుమనగర్‌లో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నేత నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యాదవ సోదరులు ఎంతో వైభవంగా చేసుకునే సదర్ సమ్మేళనంలో ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో పాల్గొనడం అభినందనీయమన్నారు. యాదవులు ప్రతి ఏటా ఉత్సాహంగా సదర్ వేడుకలు చేసుకోవడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన దున్నరాజుల నృత్యాలు, యువకుల కేరింతలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కాలనీ నేతలు కుమార్, శివ, శ్రీనివాస్‌రెడ్డి, రాజు యాదవ్, రాంచందర్, సుధాకర్‌రెడ్డి, మల్లేష్, సతీష్‌యాదవ్, రాజు, రవి, యాదగిరి, గోపి, గోవింద్, మధు పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో బిఆర్ఎస్ నేతల బేటి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సత్కరిస్తున్న ఉప్పల్ బిఆర్ఎస్

**ఉప్పల్, నవంబరు 2 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో శనివారం ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నేతలు రాజు లింగాయత్, పంగ రాజేశ్వర్‌రెడ్డిలు బేటి అయ్యారు. దీపావళి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు. ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన సేవలు అభినందనీయమన్నారు. లక్ష్మారెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## వృద్ధుడి మెడలోని బంగారు గొలుసు చోరీ

**హయత్‌నగర్, నవంబరు 2 ప్రభాతవార్త:** కల్లు అమ్ముకునే వృద్ధుడి కళ్లల్లో కారం చల్లిన గుర్తుతెలియని దుండగుడు అతని మెడలోని తులంన్నర బంగారు గొలుసును లాక్కుని పరారైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కోహెడ గ్రామానికి చెందిన తాడిచెట్టు బిక్షపతి(74)పెద్దఅంబర్‌పేట నుంచి కోహెడ వెళ్లేదారిలో నారాయణ కళాశాల సమీపంలో కల్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తుంటాడు. శనివారం మధ్యాహ్నం 12.20 గంటలకు అతని వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి కల్లు ధర ఎంత అంటూ అడిగి బిక్షపతి ముఖంపై కారం చల్లి అతని మెడలోని 1.5తులాల బంగారు గొలుసును లాక్కుని పరారయ్యాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.